క్లుప్తంగా

పిల్లి దంపతులకు వేణు పరామర్శ



దంపతులను పరామర్శిస్తున్న వేణుగోపాలకృష్ణ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాష్ట్ర ఖాదీ బోర్డు మాజీ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నాయకురాలు పిల్లి నిర్మల, తాతారావు దంపతులను బుధవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ పరామర్శించారు. ఇటీవల వారి కుమార్తె తోట దేవి అమూల్య అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె చిత్రపటానికి వేణు నివాళులర్పించారు. సెంట్రల్ జైలు హెల్త్ ఆఫీసర్ డా.కోమలి, మాజీ కార్పొరేటర్ ద్వారకా పార్వతిసుందరి, రెడ్డి మణీశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

కడియం: మురమండ గ్రామంలో కొలువైన మాచరమ్మ వారి ఆలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. అమ్మవారి ఆలయాన్ని దాతలు, భక్తుల సహకారంతో పునర్నిర్మించారు. వేద పండితుల పర్యవేక్షణలో అమ్మవారు, పోతురాజు స్వాముల విగ్రహాలను శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. అనంతరం అన్న సమారాధన జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అమ్మవారిని దర్శించుకున్నారు.

చదువుతోనే ఉజ్వల భవిత

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో రాష్ట్ర, జిల్లా, కళాశాలస్థాయిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్–2025 పేరుతో ఘనంగా సత్కరించారు. 13 మంది విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఎన్ఎస్‌వీఎల్ నరసింహం పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్సు అందజేత

కడియం: కడియపులంక పంచాయతీకి మార్చురీ ఫ్రీజర్ బాక్సును బుర్రిలంకకు చెందిన పాటంశెట్టి శ్రీనివాసచక్రవర్తి బుధవారం అందజేశారు. పదేళ్ల క్రితం ఆయన ఈ బాక్సును సమకూర్చారు. అది మరమ్మతులకు గురికావడంతో రూ.30 వేలతో బాగు చేయించి, తిరిగి పంచాయతీ కార్యదర్శి సుస్మిత జోన్స్‌కు అందించారు. కడియపులంకతో పాటు, పరిసర గ్రామాల ప్రజలు ఈ బాక్సును ఉచితంగా తీసుకువెళ్లేలా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

'అక్షరశ్రీ'లో నూరు శాతం ఉత్తీర్ణత



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో డైరెక్టర్ నాగరత్నం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అక్షరశ్రీ విద్యానికేతన్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని స్కూల్ డైరెక్టర్ టి.నాగరత్నం తెలిపారు. అత్యధికంగా 586 మార్కులు సాధించినట్టు చెప్పారు. పరీక్షకు హాజరైన విద్యార్థులంతా ప్రథమ శ్రేణిలోఉత్తీర్ణత సాధించారని ఆమె తెలిపారు. పరీక్షకు హాజరైన వారిలో 70 శాతం మంది 500కు పైగా మార్కులు సాధించారన్నారు.

ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 'శ్రీగౌతమి' విజయకేతనం



ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను అభినందిస్తున్న శ్రీగౌతమి యాజమాన్యం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీగౌతమి స్మార్ట్ స్కూల్ విద్యార్థులు ఎల్.లక్ష్మశ్రీ 594, కె.రచిత 592, ఏ.అమృత 590 మార్కులు సాధించారని స్కూల్ డైరెక్టర్ సుంకర రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 590పైన ముగ్గురు, 580పైన 13 మంది, 570పైన 26 మంది, 550పైన 52 మంది, 500పైన 94 మంది మార్కులు సాధించగా, 141 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు. బుధవారం స్థానిక గాంధీపురంలోని శ్రీగౌతమి ప్రాంగణంలో ఆయా విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో రవికుమార్ అభినందించారు. ఆయన మాట్లాడుతూ ముమ్ముందు విద్యార్థులు ఇంకా మంచి మార్కులు, ర్యాంకులను సాధించాలని ఆకాంక్షించారు. తమ విద్యార్థులు అనేక మంది ఐఐటీ, ఎన్ఐటీ, నీట్, ఐఐఎం, సీఏల్లో అత్యున్నత ర్యాంకులు సాధించారన్నారు. మెంటర్ ఆఫ్ హారిజన్ ఫౌండేషన్ బి.గురునాథ్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంతృప్తికరం



ప్రతిభ చూపిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, హెచ్‌ఎంలను సత్కరిస్తున్న డీఐ దిలీప్‌కుమార్

- రాజమహేంద్రవరం అర్బన్‌లో పది ఫలితాలు
- డీఐ దిలీప్‌కుమార్



టౌన్ ఫస్ట్ కుడిపూడి దయాకర్



డి.దీపిక

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాజమహేంద్రవరం అర్బన్‌లో పది పరీక్షా ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నట్టు అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బి.దిలీప్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి కుడిపూడి దయాకర్(587) టౌన్ ఫస్ట్, సిటీ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కోన గోపిక (585) ద్వితీయ, చున్నీలాల్ జాజూ ఉన్నత పాఠశాల విద్యార్థి మావూరు హేమంత్(583), ఆనంద్‌నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థి చుక్కా శ్రీచరణ్ ప్రకాష్(583) తృతీయ స్థానాల్లో నిలిచారన్నారు. అర్బన్ మండలంలో నాలుగు ప్రభుత్వ పాఠశాలలు 63 శాతం, 13 మున్సిపల్ పాఠశాలలు 75, మూడు ఎయిడెడ్ పాఠశాలలు 46 శాతం, 48 ప్రైవేట్ పాఠశాలలు 74 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు వివరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఆయా స్కూళ్ల హెచ్‌ఎంలను ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.

సీఏ చదవడమే లక్ష్యం: కుడిపూడి దయాకర్

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 587 మార్కులతో టౌన్‌ఫస్ట్‌గా నిలిచాడు కుడిపూడి దయాకర్. అతడి తండ్రి వెంకటరమణ కార్పెంటర్ కాగా, తల్లి సత్యకృష్ణవేణి గృహిణి. చార్టర్డ్ అకౌంటెన్సీ(సీఏ) చదవాలన్నదే తన లక్ష్యమని దయాకర్ అన్నారు.

ధవళేశ్వరం బాలికల ప్రతిభ

ధవళేశ్వరం: ధవళేశ్వరం బాలికోన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ చూపారు. పాఠశాల విద్యార్థిని డి.దీపిక 585 మార్కులు సాధించి ప్రథమ స్థానం, కె షారోన్ గ్రేసీ 575 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, ఇ.హేమ 566 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.

సత్తా చాటిన నవ్యశ్రీ



తండ్రి వరహాలుతో దివ్యాంగ బాలిక నవ్యశ్రీ

స్థానిక చున్నీలాల్ జాజూ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న దివ్యాంగ బాలిక మంతిన నవ్యశ్రీ పది పరీక్షా ఫలితాల్లో సత్తా చాటింది. 78 శాతం మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. విధిని ఎదిరించి, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాన్ని సాధించింది. చదువు విషయంలో ఆమె ఎప్పుడూ ముందంజలో ఉంటుందని తండ్రి వరహాలు తెలిపారు. గ్రూప్ వన్ ఆఫీసర్ కావాలన్నదే తన లక్ష్యమని నవ్యశ్రీ తెలిపింది. తండ్రి వరహాలు ఓ ప్రైవేటు గ్యాస్ ఏజెన్సీలో పని చేస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం, దాతల సహకారం ఉంటే నవ్యశ్రీ మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతుందని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ దిలీప్‌కుమార్, హెచ్‌ఎం సీతామాలక్ష్మి ఈ సందర్భంగా నవ్యశ్రీని అభినందించారు.

ప్రైవేటుకు దీటుగా..



కడియం హైస్కూల్‌లో విద్యార్థులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

మండల టాపర్‌గా భాగ్యశ్రీదేవి



కడియం టెన్త్ టాపర్ భాగ్యశ్రీదేవి

కడియం: మండలంలోని తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు గాను మురమండ గ్రామానికి చెందిన పోలోతు భాగ్యశ్రీదేవి (591) మండల టాపర్‌గా నిలిచింది. బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించారని ఎంఈవో మణికుమార్ తెలిపారు. కడియం జిల్లా పరిషత్ హైస్కూలు నుంచి 100 మంది పరీక్షలకు హాజరు కాగా, 92 శాతం మంది ఉత్తీర్ణులయ్యారన్నారు.వీరిలో నరాల రమ్యశ్రీ(564), వి.లావణ్య(564) స్కూలు టాపర్లుగా, జీవీ సత్యప్రియ(560) ద్వితీయ స్థానం సాధించారన్నారు. దుళ్ల హైస్కూలు నుంచి 69 మంది పరీక్షలకు హాజరుకాగా, 67 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. టి.విద్యాశ్రీ (570), ఎస్.సత్యహారిక (563), మురమండ నుంచి పోలాతి భాగ్యశ్రీదేవి(591), ఎస్.దివ్యవర్షిణి (569) మెరుగైన స్థానాలు పొందారని చెప్పారు. అలాగే కడియపులంక నుంచి 83 మందికి నూరు శాతం ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎస్.భాగ్యలక్ష్మి (576), డి.నితీషా(529), జేగురుపాడు నుంచి 54 మందిలో 45 మంది ఉతీర్ణులు కాగా, ఆకుల హేమ త్‌నాగశివరామ్(570), వానపల్లి యామిని(568) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. వీరవరం నుంచి 120 మంది పరీక్షలు రాయగా, 109 మంది ఉతీర్ణులయ్యారని, సీహెచ్‌వీడీ మణికంఠ (567), కె.యశ్వంత్‌కుమార్ (556), వేమగిరి నుంచి 78 మంది పరీక్షలు రాయగా, 73 మంది ఉతీర్ణులయ్యారని, ఆర్.జానకిపేసు రమ్య(541), సీహెచ్ సందీప్‌మూర్తి (530), వేమగిరితోట నుంచి 18 మందికి నూరు శాతం ఉత్తీర్ణులయ్యారని, వీరవరపు భారతీసందేష్(559), గుబ్బల దేవి(538), మాధవరాయుడుపాలెం నుంచి 43 మందిలో 42 మంది ఉత్తీర్ణులయ్యారని, పమ్మి లీలామేఘన(582), పడాల అవంతిక (577) స్కూలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. కడియం హైస్కూలులో ఉత్తీర్ణులైన విద్యార్థులను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.



బొమ్మూరు జీపీఆర్ జెడ్పీ స్కూల్‌లో జగదీష్, అతడి తల్లిదండ్రులను అభినందిస్తున్న హెచ్‌ఎం

పది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణత

రాజమహేంద్రవరం రూరల్: మండలంలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో 93 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ తులసీదాస్ అన్నారు. 42 పాఠశాలలకు 3,790 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 3,534 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. బొమ్మూరు జీపీఆర్ జెడ్పీహెచ్ఎస్ 71 శాతం, తొర్రేడు జెడ్పీ 78, కొంతమూరు జెడ్పీ 80, కాతేరు జెడ్పీ 88, పిడింగొయ్యి జెడ్పీ 61, శాటిలైట్‌సిటీ జెడ్పీ 88, హుకుంపేట జెడ్పీ 65, రాజవోలు జెడ్పీ 80, ధవళేశ్వరం జెడ్పీ(బాలుర) 65, ధవళేశ్వరం జెడ్పీ (బాలికలు) 86, బొమ్మూరులోని ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ బాలికల పాఠశాల 96, బొమ్మూరులోని డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల 97, బొమ్మూరులోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాల 91, కొంతమూరు ఈఏఆర్ ఎయిడెడ్ 93, ధవళేశ్వరం లూథరన్ ఎయిడెడ్ స్కూలు 52 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ఐపీఎస్ లక్ష్యంగా..: జగదీష్

తాను ఐపీఎస్ కావాలన్నదే లక్ష్యమని బొమ్మూరు రాఘవేంద్రనగర్ కాలనీకి చెందిన కాసాని జగదీష్ అన్నారు. బొమ్మూరు జీపీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో 584 మార్కులు సాధించి స్కూలు టాపర్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా జగదీష్, అతని తల్లిదండ్రులైన ఆర్టీసీ డ్రైవర్ గణేష్, రమాదేవిని హెచ్‌ఎం నరసింహారెడ్డి అభినందించారు.



కణితి కిషోర్

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అవుతా: కిషోర్

ఐఐటీలో సీటు సాధించి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావడమే తన లక్ష్యమని దివ్యాంగ బాలుడు కణితి కిషోర్ తెలిపారు. హుకుంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ పరీక్షల్లో 500 మార్కులకు 487 సాధించారు. తండ్రి ధర్మారావు జట్టు కూలీ కాగా, తల్లి భాను నారుమళ్లలో పని చేస్తుంటుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషితోనే ఈ మార్కులు సాధించినట్టు కిషోర్ తెలిపారు.

ఎమ్మెల్యే చెప్పేదొకటి.. చేసేదొకటి!

వైఎస్సార్ సీపీ నేత, మాజీ ఎంపీ భరత్‌రామ్



సమావేశంలో మాట్లాడుతున్న భరత్‌రామ్

రాజమహేంద్రవరం సిటీ: సిటీ ఎమ్మెల్యే చెప్పేదొకటి, చేసేదొకటి అని మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ ధ్వజమెత్తారు. బుధవారం నగరంలో ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రికి తానే ఎక్కువ సార్లు వెళ్లానని, కోవిడ్ సమయంలో ఆసుపత్రి దగ్గరే ఉన్నానని స్పష్టం చేశారు. అప్పట్లో పాతిక వేల కిట్లు ప్రజలకు పంచిపెట్టానన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ మెడికల్ కాలేజీ సాధించిన ఘనత తనదేనన్నారు. జనరేటర్ తెచ్చి గొప్పలు చెప్పుకోవడం కాదన్నారు. తమ హయాంలో అవినీతి జరగకపోయినా, పోస్టులకు డబ్బులు తీసుకోకపోయినా, కరపత్రాలు వేసి అవినీతి జరిగిపోయిందని, 25 శాతం కమీషన్లు తీసుకున్నారని గగ్గోలు పెట్టారని భరత్‌రామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో రూ.కోటి వర్కుకు సంతకం చేస్తే, వారి బంధువే శ్రామిక భవన్ వర్క్ చేశారని, మరి ఎంత కమీషన్ ఇచ్చారో తెలుసుకోవాలని సవాల్ చేశారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు. నగరంలో అధికార పార్టీ నేతలు భూములను కబ్జా చేసే యత్నిస్తున్నారని, వాటిని అడ్డుకుంటామన్నారు. బెల్ట్ షాపులు, మద్యం దుకాణాల వద్ద అనధికార పర్మిట్ రూముల విషయంలో కచ్చితంగా అడ్డుకుని తీరతామని స్పష్టం చేశారు.

నీటి నిల్వ సామర్థ్యం తగ్గించరాదు



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ: మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి కలలు కన్న పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి, నిర్మాణం సాగిస్తే ప్రాజెక్టు ప్రయోజనం పూర్తిగా దెబ్బతింటుందని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వరరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిర్వాసితులను ప్రభుత్వం పూర్తిగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు పోలవరం ముంపు మండలాల్లో పర్యటించి, నిర్వాసితుల సమస్యలను తెలుసుకున్నామన్నారు. మొత్తం 1.06 లక్షల కుటుంబాలు నిర్వాసితులు అవుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం నీటి నిల్వ ఎత్తును 41.15 మీటర్లే ఉంచుతామని, ఆ మేరకే నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వడానికి సిద్ధం అవుతుందన్నారు. దీంతో ప్రాజెక్టు ప్రయోజనాలు నెరవేరవన్నారు. విభజన హామీల్లో కూడా పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినట్టు చెప్పారు. ప్రాజెక్టులో 45.7 మీటర్లు నీటిని నిల్వ ఉంచాలని, నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీకి కేంద్రం రూ.30 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత గణాంకాల మేరకు నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనిపై సమగ్ర నివేదికను పీసీసీ చీఫ్‌కు అందిస్తామన్నారు.

మాస్టర్‌ప్లాన్ అభ్యంతరాల పరిష్కారం

రాజమహేంద్రవరం సిటీ: రుడా పరిధిలోని కొవ్వూరు పురపాలక సంఘం మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించినట్టు రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, వైస్ చైర్మన్ కేతన్ గార్గ్ తెలిపారు. బుధవారం స్థానిక రుడా కార్యాలయంలో కొవ్వూరు పురపాలక సంఘానికి చెందిన డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్‌పై వచ్చిన అభ్యంతరాలపై సమీక్ష నిర్వహించారు. గతంలో ప్రచురించిన కొవ్వూరు మున్సిపాలిటీ డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్‌పై వచ్చిన అభ్యంతరాలపై క్షుణ్ణంగా చర్చించారు.

పది ఫలితాల్లో 'డ్రీమ్స్' విజయకేతనం



సాయిసుప్రియను అభినందిస్తున్న చైర్మన్ రమేష్



గట్టి స్వాతి



దాసరి యశ్వంత్



సాహితీనాగవాణి

ధవళేశ్వరం: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక డ్రీమ్స్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. డ్రీమ్స్ విద్యార్థిని సముద్రాల సాయిసుప్రియ 589 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. గట్టి స్వాతి 576, దాసరి యశ్వంత్ 572, పొత్తూరి సాహితీనాగవాణి 567 మార్కులను సాధించారు. విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు, ప్రతి ఇద్దరిలో ఒకరు 500కు పైగా మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను డ్రీమ్స్ విద్యా సంస్థల చైర్మన్ అంగర రమేష్ అభినందించారు.

మెగా డీఎస్సీతో దగా

ఆదివాసీ నిరుద్యోగులు, డీవైఎఫ్ఐ నిరసన



నిరసన తెలియజేస్తున్న ఆదివాసీ నిరుద్యోగులు, గిరిజన సంఘాలు, డీవైఎఫ్ఐ నాయకులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): మెగా డీఎస్సీ పేరుతో ఏజెన్సీ ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని డీవైఎఫ్ఐ తూర్పుగోదావరిజిల్లా కన్వీనర్ వి.రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక శ్యామలా సెంటర్‌లో ఆదివాసీ నిరుద్యోగులు, గిరిజన సంఘాలు, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీలో ఆదివాసులకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్సీ నోటిఫికేషన్ పత్రాలను దహనం చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో అన్ని పోస్టులు జనరల్ రిజర్వేషన్‌లోనే భర్తీ చేయడం దారుణమన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతమైన ఏజెన్సీకి స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని, జీవో నంబర్ 3ని పునరుద్ధరించాలని అన్నారు. ఏజెన్సీలో ఆర్థికంగా, విద్యాపరంగా, అభివృద్ధి పరంగా వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి అభివృద్ధిలోకి తీసుకురావాలన్నారు. డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంతానికి 888 పోస్టులు కేటాయించి దాంట్లో 2శాతం ఉన్న గిరిజనేతరులకు అధికంగాను, గిరిజన ప్రాంతంలో ఉన్నటు గిరిజనులకు 6శాతం పోస్టులు కేటాయించడం దుర్మార్గమన్నారు. స్థానిక గిరిజనులకే నూరు శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మైదాన ప్రాంతంతో ఏజెన్సీ ప్రాంత అభ్యర్థులు ఎలా పోటీ పడతారని ప్రశ్నించారు. కేవలం 6శాతం రిజర్వేషన్‌తో ఏజెన్సీలో గిరిజనులకు న్యాయం జరగదని అన్నారు. ఏజెన్సీలో ఉన్న ఖాళీలను మొత్తం జనరల్ డీఎస్సీలో భర్తీ చేసి భవిష్యత్తులో ఎక్కడ నుంచి ఖాళీలను తీసుకువచ్చి ఏజెన్సీ డీఎస్సీని ప్రకటిస్తారని గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని ప్రశ్నించారు. తూర్పుగోదావరి సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ ఆదివాసీలకు న్యాయం జరిగేంతవరకు తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆదివాసీ నిరుద్యోగులుసోడే చందు బాబు, పాయం రతన్, కారం నవీన్ అజయ్, హరిత ,నిరోష, అరుణ డీవైఎఫ్ఐ నాయకులు అశోక్, రాజేష్, సుధ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, బి.పూర్ణిమ రాజు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తో క్రిస్టియన్ మైనార్టీ నేతల భేటీ



వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న క్రిస్టియన్ మైనార్టీ నాయకులు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లవరపు జాన్‌వెస్లీ, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ నాయకులు రెవరెండ్ విజయ సారథి భేటీ అయ్యారు. తాడేపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో వారు బుధవారం కలిశారు. రాజమహేంద్రవరంలో కొంతకాలంగా చోటు చేసుకుంటున్న పరిణామాలపై చర్చించారు. రాజకీయ, ఇతర అంశాలను ఆయనకు వివరించారు. దీనిపై వైఎస్ జగన్ స్పందిస్తూ, భవిష్యత్తులో వైఎస్సార్ సీపీకి మంచి భవిష్యత్తు ఉంటుందని, జిల్లాలో పార్టీని బలోపేతం చేసే దిశగా సీనియర్ నాయకులతో కలిసి వెళ్లాలని సూచించారు.

కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు

రాజమహేంద్రవరం సిటీ: కశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక కంబాల చెరువు గాంధీ బొమ్మ నుంచి గోకవరం బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

కడియం: పహల్గాంలో ఉగ్రవాద దాడిని నిరసిస్తూ కడియంలో కూటమి నాయకులు బుధవారం రాత్రి నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక దేవీ సెంటర్ నుంచి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఉగ్ర దాడికి ఖండన

సీటీఆర్ఐ: కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్ర దాడిని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఇది పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం స్థానిక ఏవీ అప్పారావు రోడ్డులోని రామాలయం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.